# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

## దూరవిద్యాకేంద్రం

పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్- 500 004

ఫోన్ : 040-23241923, website: www.teluguuniversity.ac.in


**అసైన్ మెంట్స్ కు సంబంధించి ఎం.ఎ.కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం రెండవ సంవత్సరం విద్యార్థులకు సూచనలు (2017 - 18)**

- ✓ ప్రతి అసైన్ మెంట్‌కు 20 మార్కులు కేటాయించబడినవి. ఐదు అసైన్మెంట్లకు కలిపి మొత్తం 100 మార్కులు.
- ✓ అసైన్మెంటుకు సమాధానాలు పాఠ్యసామగ్రి, ఇతర సంబంధిత పుస్తకాలు, ఆర్టికల్స్ తదితర విషయపరిశీలన చేసి వివరంగా స్వదస్తూరితో రాసి పేపరు వారీగా విడివిడిగా సమర్పించవలెను. జిరాక్స్ ప్రతులు, డి.టి.పి. చేసిన ప్రింట్లు అంగీకరించబడవు.
- ✓ ప్రతి అసైన్మెంట్స్ అభ్యర్థి పేరు, రిజిస్ట్రేషన్ నెంబరు, పేపరు పేరు, కోర్సు సంవత్సరం విధిగా పేర్కొనాలి.
- ✓ పూర్తి చేసిన అసైన్మెంట్స్ తేది: 30.8.2019 సాయంకాలం 5.00 లోపుగా డైరెక్టర్, దూరవిద్యాకేంద్రానికి సమర్పించాలి. గడువు తేదీ ముగిసిన తరువాత అస్సైన్మెంట్లు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబడవు.
- ✓ అసైన్మెంట్లు సమర్పించనట్లయితే గైరుహాజరుగా పరిగణించబడుతుంది. (ఉత్తీర్ణులు కాలేదని గమనించగలరు)
- ✓ అసైన్మెంట్లు సమర్పించేటప్పుడు ప్రతి అసైన్మెంటుకు బ్రౌన్ షీటు/స్పైరల్ బైండ్/బౌండు చేయించి దాని మీద విద్యార్థి పేరు, హాల్ టికెట్ నెంబరు, అడ్మిషన్ నెంబర్లు రాసి పంపించవలసి ఉంటుంది.
- ✓ అసైన్ మెంట్లు సమర్పించని విద్యార్థులకు 2019 సంవత్సరం వార్షిక పరీక్షల హాల్ టికెట్స్ జారీ చేయబడవు.

### పేపర్ -1:: అడ్వర్టయిజింగ్, సిద్ధాంతం - ఆచరణ

**గమనిక: కింద పేర్కొన్న ప్రశ్నలకు 300 పదాలు తగ్గకుండా సమాధానాలు రాయండి.**

I. అడ్వర్టైజింగ్ భావనను నిర్వచించి, వివిధ రకాల వర్గీకరణలను వివరించండి.

II. అడ్వర్టైజింగ్ ఏజెన్సీలో వివిధ విభాగాలను వాటి విధులను విశదీరించండి.

III. అడ్వర్టైజింగ్ లో నైతిక నియమావళిని పేర్కొనండి.

IV. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వర్టయిజింగ్ లో అనుసరిస్తున్న వినూత్న పోకడలను విశ్లేషించండి.

V. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CRS) అడ్వర్టయిజింగ్‌ను సోదాహరణంగా వివరించండి.

VI. 'సరోగసీ' అడ్వర్టయిజింగ్ గురించి తెల్పండి?

VII. ప్రచురణ రంగంలో వచ్చే ప్రకటనలలో వివిధ అంశాలు వాటి ప్రమాణాలను తెల్పండి.

VIII. అడ్వర్టైజింగ్ పరిశోధన అంటే ఏమిటి?

IX. అడ్వర్టైజ్‌మెంట్ లకు సెన్సార్ షిప్ అవసరమా చర్చించండి.

X. అడ్వర్టైజ్‌మెంట్‌లలో ప్రాంతీయతను ప్రవేశపెట్టడం వలన వాటి విజయానికి దోహదం అవుతుందో లేదో సోదాహరణంగా వివరించండి.

### పేపర్ -2:: ప్రజా సంబంధాలు

**గమనిక: కింద పేర్కొన్న ప్రశ్నలకు 300 పదాలు తగ్గకుండా సమాధానాలు రాయండి.**

I. ప్రజా సంబంధాల ప్రక్రియలో వివిధ దశలను విశధీకరించి, మీకు తెలిసిన ఏదైనా సంస్థ కమ్యూనిటీ సంబంధాల కార్యక్రమాలను వివరించండి.

II. ఉత్తమ ప్రజాసంబంధాల అధికారికి ఉండాల్సిన లక్షణాలను పేర్కొనండి.

III. పత్రికా సమావేశం ఏర్పాటు చేయడానికి తీసుకోవలసిన చర్యలను, జాగ్రత్తలను విశదీకరించండి.

IV. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల క్రింద పనిచేస్తున్న ప్రచార, సమాచార విభాగాల గురించి వివరించండి.

V. అడ్వర్టోరియల్ అంటే ఏమిటి? ఏవైనా రెండు అడ్వర్టోరియళ్ళను సేకరించి వాటిని విశ్లేషించండి.

VI. సంస్థలు ప్రజాసంబంధాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏ విధంగా వినియోగించుకోవచ్చునో ఉదాహరణలతో తెల్పండి.

VII. పబ్లిసిటీ, ప్రాపగాండ, క్యాంపెయిన్ ల మధ్యగల వ్యత్యాసాలను ఉదాహరణలతో వివరించండి.

VIII. పోలీసు శాఖలో ప్రజాసంబంధాల అధికారిని ప్రభుత్వాలు నియమించాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ మీ అభిప్రాయాన్ని తెల్పండి.

IX. హౌస్ జర్నళ్ళ గురించి సోదాహరణంగా వివరించండి.

X. కార్పోరేట్ సంస్థల్లో ప్రజాసంబంధాల పాత్రను వివరించండి.

★★★

## పేపర్ -3:: కమ్యూనికేషన్ పరిశోధన

**గమనిక: కింద పేర్కొన్న ప్రశ్నలకు 300 పదాలు తగ్గకుండా సమాధానాలు రాయండి.**

I. పరిశోధకుడికి ఉండవలసిన లక్షణాలను వివరించండి.

II. పిల్లలపై టెలివిజన్ కార్టూన్ కార్యక్రమాల ప్రభావం ఏవిధంగా ఉందో తెలుసుకోవడానికి సర్వే కొరకు ప్రశ్నావళిని రూపొందించండి.

III. చరాంశాలంటే ఏమిటి? వివిధ రకాల చరాంశాలను వివరించండి.

IV. తెలుగు టెలివిజన్ వార్తా ఛానెల్స్ లో ప్రసారమవుతున్న క్రైం వార్తల విషయ విశ్లేషణ చేయడానికి కావల్సిన పరిశోధన ప్రణాళికను రూపొందించండి.

V. ఏదేని ఇంటర్వ్యూకు వెళ్ళేముందు విలేఖరి ఏ విధమైనటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఇంటర్వ్యూకు ఎలా సిద్ధం కావాలో వివరించండి.

VI. పరిశోధనలో ఊహా ప్రతిపాదన అంటే ఏమిటి? ఏదేని పరిశోధనకు 10 ఊహా ప్రతిపాదనలను సేకరించి వ్రాయండి.

VII. వివిధ రకాల పరిశోధన పద్ధతులను వివరించండి.

VIII. పరిశోధన నివేదికలో ఉండాల్సిన అంశాలను వివరించండి.

IX. శాంప్లింగ్ అంటే ఏమిటి? వివిధ రకాల శాంప్లింగ్ పద్ధతులను వివరించి ఉదాహరణలు వ్రాయండి.

X. ఏదైనా ఒక అంశాన్ని ఎన్నుకుని పరిశోధించడానికి సరియైన పద్ధతిని నిర్వచించి. ఉదాహరణలతో వివరించండి.

## పేపర్ -4:: అభివృద్ధి కమ్యూనికేషన్

**గమనిక: కింద పేర్కొన్న ప్రశ్నలకు 300 పదాలు తగ్గకుండా సమాధానాలు రాయండి.**

I. ఇటీవల తెలుగు పత్రికల్లో ప్రచురితమైన అభివృద్ధి వార్తలను ఐదింటిని సేకరించి వాటిని విశ్లేషించండి.

II. గ్రామీణాభివృద్ధి లో మీడియా ఎలాంటి పాత్రను పోషిస్తుందో వివరించండి.

III. తెలంగాణా ప్రభుత్వం యువతకు, మహిళాభ్యున్నతికి ఏ తరహా పథకాలను ప్రవేశపెట్టిందో పేర్కొనండి.

IV. డామినెంట్ ప్యారడైమ్, న్యూ పారడైమ్ ల మధ్య ప్రత్యేకతల్ని వివశదీకరించండి.

V. ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనాలను వివరించండి. .

VI. గ్లోబలైజేషన్ ప్రభావాన్ని తెలపండి.

VII. అభివృద్ధిలో కమ్యూనిటీ రేడియో పాత్రను వివరించండి.

VIII. మరో అభివృద్ధిలోని భావన ముఖ్య అంశాలను విశదీకరించండి.

IX. డెవలప్ మెంట్ రిపోర్టు కమ్యూనికేషన్ అంటే ఏమిటి.

X. అభివృద్ధి లో NGO ల పాత్రను తెలిపే ఏవైనా రెండు కేస్ స్టడీలను వ్రాయండి.

## పేపర్ -5 :: ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ – కమ్యూనికేషన్ టెక్నాలజీ (ICTs – New Media)

**గమనిక: కింద పేర్కొన్న ప్రశ్నలకు 300 పదాలు తగ్గకుండా సమాధానాలు రాయండి.**

I. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అన్ని ప్రభుత్వ శాఖల వివరాలు సి ఎం డ్యాష్ బోర్డులో పొందుపరచడం పాలనా సౌలభ్యాన్ని ఎంతవరకు పెంచుతుంది.

II. వెబ్ మీడియాలో స్వేచ్ఛ జర్నలిజం సూత్రాలకు భంగం కలిగిస్తున్న వైనాన్ని గురించి రాయండి.

III. ఫిషింగ్ అంటే ఏమిటి? దాని వల్ల వచ్చే ప్రమాధాలేవి?

IV. ప్లాగియారిజం అంటే ఏమిటి? ఇంటర్ నెట్ లో దాని ప్రభావాన్ని వివరించండి.

V. ఆర్ ఎస్ ఎస్ దాని ప్రాధాన్యాన్ని వివరించండి.

VI. పుష్ టెక్నాలజీ, పుల్ టెక్నాలజీల మధ్య భేదాల్ని తెలియజేయండి.

VII. సమాచారాన్ని పంచుకోవడానికి ఇంటర్నెట్ లో ఉన్న అవకాశాలను చర్చించండి. నెట్ ను శోధించి జర్నలిజం లేదా మీడియాకు సంబంధించిన ఉదాహరణలు ఇవ్వండి.

VIII. సోషల్ మీడియా అంటే ఏమిటి? సోషల్ మీడియాను వివిధ రంగాలకు చెందినవారు ఏ విధంగా వినియోగించుకుంటున్నారో చర్చించండి.

IX. మీడియా మెర్జింగ్ అంటే ఏమిటో వివరించి, దాని వివిధ రూపాలను విశదీకరించండి.

X. సైబర్ నేరం అంటే ఏమిటి? వివిధ రకాల సైబర్ నేరాలను ఉదాహరణలతో వివరించండి.

★★★